క్లుప్తంగా

రోబోటిక్స్‌పై అవగాహన

కోట: చిట్టేడు జెడ్పీ హైస్కూలులో మంగళవారం రోబోటిక్స్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. టెక్ టీం సొల్యూషన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోబోటిక్స్ తయారీ, వాటిలో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు వివరించారు. పాఠశాల హెచ్ఎం రమేష్ కుమార్, టెక్నికల్ ట్రైనర్ కార్తీక్ పాల్గొన్నారు.

విద్యాప్రదాత శ్రీకంఠి


అద్దాలను అందజేస్తున్న ఎల్లసిరి, దాత శ్రీకంఠి

గూడూరు: పేద విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటునందిస్తున్న శ్రీకంఠి రామ్మోహన్‌రావు విద్యాప్రదాత అని వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. ఎస్వీ రత్నం వర్ధంతి సందర్భంగా గాంధీనగర్‌లోని మినీ గురుకులం విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి, అద్దాలను అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, వాసుగౌడ్, శ్రీనివాసులు, ప్రసాద్, సుబ్రమణ్యం, మినీ గురుకులం ప్రిన్సిపల్ మేరి పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కలువాయి: పాఠశాల విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలుగురాయపురం యూపీ, నూకనపల్లె, తెలుగురాయపురం ఎస్సీ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. కాగా బద్దెవోలు ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

దొరవారిసత్రం: అడవులు, ప్రకృతిని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం రేంజర్ ఆఫీసర్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఏకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి అధికారులు 8, 9 తరగతుల విద్యార్థులకు అడవులను ఎలా కాపాడాలి, పక్షులు, జంతువులు, ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించి, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చిల్లకూరు: మండలంలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. గూడూరు పట్టణానికి చెందిన జిలానీబాషా గూడూరు నుంచి మోటర్ సైకిల్‌పై నాయుడుపేటకు వెళుతుండగా కోట క్రాస్ రోడ్డు సమీపంలోకి వచ్చే సరికే కుక్క రోడ్డుకు అడ్డుగా రావడంతో దానిని తప్పించబోయి బోల్తా పడ్డాడు. దీంతో అతనికి గాయాలు కాగా స్థానికులు బూదనం టోల్ ప్లాజా అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రుడిని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

60 మంది రక్తదానం



సూళ్లూరుపేట: సుమారు 60 మంది విద్యార్థులు మంగళవారం రక్తదానం చేశారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర ప్రతిమ ఆధ్వర్యంలో స్థానిక గోకులకృష్ణా ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, వారి సిబ్బంది సహకారంతో నెల్లూరు రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గోకులకృష్ణా కళాశాల చైర్మన్ జీ బ్రహ్మయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఏఓ గుర్రం మనోహర్, సీహెచ్ యశోద, గణప్రియ, కస్తూరయ్య, మధు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సైదాపురం: శ్రీమహావిష్ణువు వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కృష్ణారెడ్డిపల్లె వైకుంఠపురంలో ఉన్న శ్రీమహావిష్ణువు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు.

నలుగురికి గాయాలు

నాయుడుపేటటౌన్: పట్టణంలో మూడు చోట్ల మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రహదారిపై పాఠశాల నుంచి సైకిల్‌పై వస్తున్న అజయ్ అనే విద్యార్థిని బైక్ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే నరసారెడ్డికండ్రిగ సమీపంలో జాతీయ రహదారిపై బైక్ ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించబోయి బోల్తా పడింది. ఈ ఘటనలో విన్నమాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వారి పేర్లు డాన్, వినోద్ అని తెలిసింది. అలాగే చంద్రబాబు కాలనీ వద్ద రహదారిపై బైక్ నుంచి పడి పట్టణానికి చెందిన పీ బాల మురళి తీవ్రంగా గాయపడ్డాడు.

యువకుడి మృతి

చిల్లకూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. నాయుడుపేటకు చెందిన నాగముంతల సుబ్రహ్మణ్యం (22) నెలబల్లిరెట్టపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడు తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

బడుగుల ఆశాజ్యోతి పూలే


మహనీయుడు జ్యోతీరావ్ పూలే దంపతులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: విద్యతోనే సమాజంలో అసమానతలు దూరమవుతాయని, ఆ నాడే ఆలోచించి, విద్యాభివృద్ధికి కృషి చేసిన బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పూలే జయంతిని సందర్భంగా మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, నాయకులు బత్తిని విజయ్‌కుమార్, కోడూరు మీరా రెడ్డి, నాశిన భాస్కర్ గౌడ్, రమణయ్య పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

స్థానిక ఏరియా ఆస్పత్రిలో జ్యోతిరావ్ పూలే జయంతిని సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు బత్తిని విజయ్‌కుమార్ దాతృత్వంతో రోగులకు పండ్లు, రొట్టెలను ఎమ్మెల్యే చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, తాళ్లూరు శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, శ్రీహరి, ముస్లిం నాయకులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నేతల ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఆర్అండ్‌బీ కార్యాలయం సమీపంలో ఉన్న జ్యోతీరావ్ పూలే దంపతులు విగ్రహాలకు సీపీఎం నాయకులు జోగి శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముత్యాలయ్య, సురేష్, రమణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పూలే జీవితం ఆదర్శం

కోట: సమ సమాజ స్థాపనకు కృషి చేసిన జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమని ఎంపీడీఓ భవానీ అన్నారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భవానీ, సిబ్బంది ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ నారాయణ రావు నివాళులర్పించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: పూలే జయంతి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కడివేడు జెడ్పీ హైస్కూలులో బీసీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్, జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, నేతలు అన్నంరెడ్డి పరంధామరెడ్డి, వెదనపర్తి మనోజ్‌కుమార్‌రెడ్డి, ఒబ్బాయి శివకుమార్, తల్లం ప్రసాద్, కొల్లు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: పూలే జయంతి వేడుకలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

పూలేకి నివాళి

నాయుడుపేటటౌన్: పట్టణంలోని పూలే దంపతుల విగ్రహాలకు మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్లు షేక్ రఫీ, వెంకటకృష్ణారెడ్డి వైఎస్సార్ సీపీ నేత కామిరెడ్డి రాజారెడ్డి చదలవాడ కుమార్, కమిషనర్ శ్రీనివాస రావు పాల్గొన్నారు. అలాగే సీమాంధ్ర బీసీనాయకులు జువ్వలపాటి మస్తాన్, బీఎస్పీ నాయకులు మందిలి మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు.



నాయుడుపేటటౌన్: నివాళులు అర్పిస్తున్న నాయకులు, అధికారులు, బీసీ సంక్షేమ సంఘ నాయకులు

నాయుడుపేటలో..

నాయుడుపేట: మున్సిపాలిటీలో పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అలాగే నాయుడుపేట అంబేడ్కర్ బాలుర గురుకులంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మల్లికార్జున, ఉపాధ్యాయులు బందిల శేఖర్‌బాబు, వెంకటకృష్ణయ్య, బీఎస్పీ నేతలు బందిల మోహన్, పామంజి ధనంజయ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళి

కలువాయి: జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం కలువాయి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీడీఓ ఎ.అప్పాజీ, విస్తరణాధికారి డి.నారాయణ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వెంకటగిరి : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతిరావుపూలే జయంతి జరుపుకున్నారు. న్యాయవాదులు బాల్జీ, గాంధీ, రాంప్రసాద్, భాస్కర్, సునీత పాల్గొన్నారు.

పూలే ఆశయసాధన దిశగా సీఎం జగన్ కృషి


మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ పూలే ఆశయసాధన దిశగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన తన నివాసంలో మంగళవారం పూలే జయంతి ఘనంగా జరుపుకున్నారు. పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పించారు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, నక్కా వెంకటేశ్వరరావు, వెందోటి కార్తీక్‌రెడ్డి, కె శ్రీనివాసులురెడ్డి పి దశరథరామిరెడ్డి, పులిప్రసాద్‌రెడ్డి, పూజారిలక్ష్మి, షేక్ యస్థానీబాషా పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా భూ పంపిణీ

గూడూరు: ఏడేళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు భూ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని, గూడూరు డివిజన్‌లో 1,191 మందికి 1,023.68 ఎకరాల భూమిని పంపిణీ చేస్తున్నట్లు ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని 918 మంది లబ్ధిదారులకు 816.86 ఎకరాలు, వెంకటగిరి నియోజకవర్గంలోని 273 మందికి 206.82 ఎకరాలు పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గూడూరులో 9 మందికి 14.15 ఎకరాలు, చిల్లకూరులో 259 మందికి 239.60 ఎకరాలు, కోట మండలంలో 234 మందికి 328.55 ఎకరాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే వాకాడులో 285 మందికి 184.26 ఎకరాలు, చిట్టమూరులో 131 మందికి 50.30 ఎకరాలు, వెంకటగిరిలో 70 మందికి 85.21 ఎకరాలు, డక్కిలిలో 148 మందికి 59.24 ఎకరాలు, బాలాయపల్లి మండలంలో 55 మందికి 62.37 ఎకరాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలున్నా, ఎవరైనా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న అర్హులైన భూముల్లేని నిరుపేదలుంటే అర్జీలు అందజేసేందుకు మండలాలవారీగా షెడ్యూలు విడుదల చేశామన్నారు. గూడూరులో 13వ తేదీ ఉదయం 10 గంటలకు వెలుగు కార్యాలయంలో, చిల్లకూరు మండలం 15వ తేదీన తహసీల్దార్ కార్యాలయంలో, కోటలో 18వ తేదీ, వాకాడులో 19న, చిట్టమూరులో 20 తేదీ ఉదయం 10 గంటలకు ఆయా మండలాల తహసీల్దార్ల కార్యాలయాల్లో అర్జీలు అందజేయవచ్చని తెలిపారు.

రీసర్వే వేగవంతం చేయాలి

నాయుడుపేట: భూ రీసర్వే వేగవంతంగా పూర్తి చేయాలని సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని అన్నారు. నాయుడుపేట మండలంలోని కాపులూరు, కూచివాడ గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు.. భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీసర్వేని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆర్డీఓ వెంట మండల తహసీల్దార్ రాజేంద్ర ఉన్నారు.

వివాదాస్పద భూముల పరిశీలన

పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లె, తాళ్వాయిపాడు గ్రామాల్లో వివాదాస్పద భూములను మంగళవారం సూళ్లూరుపేట ఆర్డీఓ ఆర్ చంద్రముని పరిశీలించారు. పెన్నేపల్లెకు చెందిన చెంచురామయ్యకు సంబంధించిన భూమూలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ రామయ్య ఉన్నారు.

కల్వర్టు ఏర్పాటు చేయాలి

పెళ్లకూరు: చిల్లకూరు అరుంధతీయ కాలనీ వద్ద ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సత్తార్‌హుస్సేన్ మంగళవారం రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఆవలివైపున ఉన్న చిల్లకూరు అరుంధతీయ కాలనీ, తూర్పువీధి, జీలపాటూరు, దొడ్లవారిమిటకు స్వర్ణముఖినది నుంచి తాగునీటి సరఫరాకు అనుకూలంగా కల్వర్టు ఏర్పాటు చేయాలని సర్పంచ్‌లు పగడాల హరిబాబురెడ్డి, కందమూడి శివకుమార్‌తో కలసి ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరారు.

పచ్చళ్ల తయారీపై అవగాహన

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కోటపోలూరు, ఆబాక కొమ్మినేపల్లె, సామంత మల్లాం, పేర్నాడు, అటకానితిప్ప, కేసీఎస్‌గుంట గ్రామాల్లోని మహిళలకు మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో చేపలు, రొయ్యల ఊరగాయలు, ఇతర నిల్వ పచ్చళ్లు తయారీపై అవగాహన కల్పించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు ఫిషర్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సూళ్లూరుపేట తహసీల్దార్ రవికుమార్, మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం


ఆనేపూడి ఎస్టీ కాలనీలో సంక్షేమ ఫలాలు గురించి ఓ మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

దొరవారిసత్రం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం ఆనేపూడి, పటమటికండ్రిగ, పూలతోటమిట్ట గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు బుక్‌లెట్‌ను అందజేశారు. ప్రజలు విన్నవించిన సమ్యలను ఆయా శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆనేపూడి ఎస్టీ కాలనీ, పడమటికండ్రిగ గ్రామాల్లో రోడ్డుకి అడ్డుగా ఉన్న విద్యుత్ సంభాలు, ఇళ్లపై వెళ్లే విద్యుత్ తీగలు తొలిగించాలని ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి తొలిగించేలా చర్యలు తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇవ్వని పలు హామీలు సైతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెంగాళ్లమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, నాయకులు వెంకటరమణారెడ్డి, మునస్వామినాయుడు, రమణారెడ్డి, బాబురెడ్డి, ప్రసాద్‌నాయుడు, రాజగోపాల్, శ్రీనివాసులరెడ్డి, బాబు, బాలరాజు, బాబునాయుడు, రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు


సమ్మర్ స్టోరేజ్‌ట్యాంక్‌ను పరిశీలిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు అన్నిరకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ వద్ద మోటార్లు పాడైపోయిన నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, కమిషనర్ బీపీ రమణయ్య, కౌన్సిల్ సభ్యులతో చర్చించి యుద్ధ ప్రాతిపదికన కొత్త మోటారును కొనుగోలు చేయించినట్లు తెలిపారు. నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంకర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమృత్–2 పథకం ద్వారా పట్టణంలో కొత్త పైప్‌లైన్, మోటార్లు, అదనంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను నిర్మిస్తామన్నారు. అనంతరం డంపిగ్‌యార్డు, పాతబస్టాండ్ సమీపంలోని శ్మశానవాటికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గ్రంథాల య సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, నేతలు నక్కా వెంకటేశ్వర రావు, ఢిల్లీబాబు, చిట్టేటి హరికృష్ణ, శ్రీహరికోట కృష్ణయ్య, మంగళపురి వెంకటేశ్వర్లు, సురేష్, పూజారి లక్ష్మి, షేక్‌వహీదా, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాపూరు: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. సైదాదుపల్లెలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌తో కలసి నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందజేశారు. వైఎస్సార్ సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, శశిధర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి రూ.50 లక్షలు


వైస్ ఎంపీపీ ప్రసన్నను అభినందిస్తున్న మెట్టుకూరు ధనంజయరెడ్డి

రాపూరు: ఎంపీపీ కీర్తిశేషులు చెన్ను బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఎంసీ ఫౌండేషన్ (మెట్టుకూరు, చెన్ను) ద్వారా రూ.50 లక్షలు అందిస్తామని వైఎస్సార్ సీపీ ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు మెట్టుకూరు ధనంజయరెడ్డి ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైస్ ఎంపీపీ ప్రసన్న అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. తొలుత ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అధికారులు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ చిగురుపాటి ప్రసన్న, వైస్ ఎంపీపీ వెంకటస్వామి, పెంచలకోన దేవస్థానం చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చెన్ను భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'కు అపూర్వస్పందన



వెంకటగిరి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న ఢిల్లీబాబు తదితరులు, వాకాడులో.. కొడవలూరు దామోదర్‌రెడ్డి


గూడూరులో.. పెంచలయ్య తదితరులు


వెంకటగిరిలో.. దొంతు శారద


నాయుడుపేట: స్టిక్కర్ అతికిస్తున్న దీపిక


గోనుపల్లెలో.. రవీంద్రారెడ్డి

వెంకటగిరి: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు తెలిపారు. 21వ వార్డులో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మంగళవారం పట్టణంలోని 15వ వార్డులో నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

రాపూరులో..

రాపూరు: వ్యవసాయ సలహామండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గోనుపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ, శ్రీనివాసులు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: పట్టణంలోని 6వ వార్డులో సచివాలయ కన్వీనర్ వంగపూరు పెంచలయ్య ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట గృహ సారథులు గోవిందు, భూదేవి, వెంకటేష్, కళ్యాణ్ తదితరులున్నారు. అలాగే పట్టణంలోని శివాలయం, మసీదువీధిలో జరిగిన కార్యక్రమంలో అజీజ్‌ఖాన్, సంధానీ, ఇమ్రాన్, రాఘవరెడ్డి, దస్తగిరి, మాభాసా పాల్గొన్నారు.

కోటలో..

కోట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, ఉపసర్పంచ్ గాది భాస్కర్, టింకర్ రవి, కిరణ్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సందానీబాషా మండలంలోని పారిచెర్లవారిపాళెంలో మంగళవారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.

వాకాడులో..

వాకాడు: స్థానిక సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో రావిగుంటపాళెంలో జరిగిన కార్యక్రమంలో దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి , డి భాస్కర్‌రెడ్డి, డి శ్రీ నివాసులురెడ్డి, డి మధురెడ్డి, కె జనార్దన్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, వెంకటాద్రి, నాగరాజు పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్ర రాజు ఆధ్వర్యంలో ఆర్మేనిపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు, సర్పంచ్ పోలయ్య, ఉపసర్పంచ్ జీ సుకుమార్‌రాజు, ఈశ్వర్‌రాజు రామచంద్రరాజు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: ఎంపీపీ పలుగొటి పెంచలమ్మ, కలిచేడు సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో కలిచేడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

తెలుగురాయపురం, నూకనపల్లిలో..

కలువాయి: మండలంలోని తెలుగురాయపురం, నూకనపల్లెలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీ దేవి, ఎంపీటీసీ సభ్యురాలు వద్దిబోయిన ప్రభావతమ్మ, సర్పంచ్‌లు వద్దిబోయిన రమణమ్మ, సుంకు మౌనిక, రాపూరు దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: పట్టణంలోని కౌన్సిలర్లు, ఇతర నాయకులు జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు ఉద్యమంలా చేస్తున్నారు.

తడలో..

తడ: ఎంపీపీ రఘురెడ్డి ఆధ్వర్యంలో తడకండ్రిగ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మా జయప్రద, ఉప సర్పంచ్ అఫ్రిది, నాయకులు సత్తం శ్రీనివాసులు, శశికుమార్. సుబ్బారావు పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: ఎన్‌డీసీబీ మాజీ డైరెక్టర్ మేరిగల మధుయాదవ్ ఆధ్వర్యంలో చిట్టమూరు గిరిజన కాలనీలో జరిగిన కార్యక్రమంలో గుమ్మిడి వెంకటరమణయ్య పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కౌన్సిలర్లు చిందెటి విజయమ్మ, తిరుమలరావు, సీ వెంకటేశ్వర్లు, పేట చంద్రారెడ్డి, రాహుల్, కౌన్సిలర్‌లు షేక్ షబ్బీర్, దారా రవి, పాలేటి నాగార్జున తదితరులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఒట్టూరు కిషోర్ యాదవ్ మా భవిష్యత్తు నువ్వే జగన్ నిర్వహించారు.


కోటలో..


చిల్లకూరు: పారిచెర్లవారిపాళెంలో..


ఆర్మేనిపాడులో.. జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు


తడకండ్రిగలో.. ఎంపీపీ, సర్పంచ్


కలిచేడులో.. ఎంపీపీ, సర్పంచ్